# 7

# భక్తి ఎంతో అవసరము!

## (ఎఫెసీయులకు 5:1-7)

ఆజ్ఞలన్నిటిలోనూ లోబడవలసిన ప్రధాన ఆజ్ఞ ఏదని అడిగినప్పుడు యేసు ప్రభు వ్యక్తిగత భక్తికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు: “నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను” (మత్తయి 22:37). ఒక వ్యక్తి దేవునికి భక్తి చూపిస్తూ తోటివారిని ఆదరిస్తుంటే ధర్మశాస్త్రంలోని ఇతర ఆజ్ఞలన్నిటిని అనుసరిస్తూ భక్తికి తగిన ఎదుగుదల కలిగియున్నారు అని క్రీస్తు బోధించారు (మత్తయి 22:40).

ఒక వ్యక్తి యవ్వనస్థురాలైన తన ప్రియురాలికి ఒక ఉత్తరాన్ని వ్రాసాడు. అందులో క్రైస్తవ విశ్వాసులు అనుసరించాల్సిన భక్తిని గురించి వివరించాడు. ఈ యవ్వనస్థుడు ఈ మధ్యనే కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై అందులోకి మారి, పార్టీకి ఎంతో భక్తిగానున్నాడు. ఎంతగా అంటే, తన ప్రేమ సంబంధాన్ని తెంచికుని నూతన సిద్ధాంతంలోనికి తనను తాను పూర్తిగా సమర్పించుకుంటున్నానంటూ ఈ ఉత్తరం వ్రాస్తున్నాడు. ఈ యవ్వనస్థుని మాటలలోని భక్తి తీవ్రతను గమనించండి:

> కమ్యూనిస్టులమైన మాకే ఎక్కువ విపత్తులు కలుగుతుంటాయి. మేమే ఎక్కువగా కాల్చబడి, ఉరితీయబడి మా ఉద్యోగాలను పోగొట్టుకుంటూ ఉంటాము. ఇవన్నియూ మమ్మల్ని సాధ్యమైనంతవరకు కష్టాలపాల్జేస్తాయి. మాలో ఎక్కువమంది చంపబడతారు లేదా ఖైదీ చేయబడతారు. మేమెంతో కఠిన పేదరికంలో ఉంటాను. మేము బ్రతికి యుండేందుకు అవసరమైన ధనం కంటే ఎక్కువగా నున్న ఒక్క రూపాయిను కూడా పార్టీకే అందిస్తాము.
>
> మాకు సినిమాలకు, షికార్లకు, మంచి ఆహారానికి, ఉత్సవాలకు, మంచి ఇళ్ళకు, కార్లకు తగిన డబ్బుగాని, సమయం గాని ఉండదు. మమ్మల్ని పిచ్చివాళ్ళుగా అనుకుంటారు. అవును మేము పిచ్చివాళ్ళమే! మా జీవితాల్లో మేము పోరాడేది ఒకే ఒక్క గొప్ప ఆశయం కోసం: అదే ప్రపంచ కమ్యూనిజం. ఏ డబ్బుతోను కొనలేని జీవిత సిద్ధాంతాలు మాకున్నాయి. మా పోరాటానికి ఒక కారణం ఉంది. మా జీవితానికో గమ్యం ఉంది. మానవ చరిత్రలోని గొప్ప ఉద్యమానికి మమ్మల్ని మేము అప్పగించుకుంటున్నాం. పార్టీకి విధేయులమై యుండడం ద్వారా మా జీవితం కష్టంగా అన్పించినా లేదా మా భావాలు దెబ్బతిన్నట్లున్నా, మనుష్యులకు మేలైన, సత్యమైన, నూతనమైన విధానాన్ని అందిస్తున్నామని చెప్పుకుంటాము.
>
> నేను ఎంతగానో ఆరాటపడుతున్నది ఒక్కదాని కోసమే. అది కమ్యూనిస్టు కారణం. అదే నా జీవితం, నా వ్యాపారం, నా వ్యాపకం, నా మతం, నా ఆరాటం, నా హృదయం, నా భార్య ... నా ఆహారం మరియు పానీయం. పగలు దీని కోసమే పని చేస్తాను. రాత్రిళ్ళు దీన్నే కలలు కంటాను. కాలం గడిచే కొద్ది ఇది నన్ను ఎదిగేలా చేస్తుంది కానీ తగ్గనీయదు. కాబట్టి, నా జీవితాన్ని నడిపే ఈ శక్తికి సంబంధం లేకుండా నేను ఏ స్నేహాన్ని, సంభాషణను కొనసాగించలేను. కమ్యూనిష్టు భావాలను ప్రభావితం చేసే వ్యక్తులు, ఆలోచనలు, పనులను, వారి వైఖరిని నేను గమనిస్తుంటాను. నా భావజాలాన్ని బట్టి నేనిప్పటికీ జైలులో ఉన్నాను. అవసరమైతే, ఆయుధ పోరాటంలోనూ ముందుంటాను.[1]

ఈ తరహా భక్తి ఒక విధమైన ముట్టడి వంటిది. క్రైస్తవుని జీవితం అతని చుట్టనున్న వారికి ఒక ముట్టడి వలె ఉంటుంది. అతని జీవితంలోని ప్రతీదీ భక్తి కోణంలోనే చూడబడుతుంది. క్రైస్తవ్యంలో జీవించడంలో అతడు ఎంతో తృప్తిని చవి చూస్తాడు. ఈ నిర్బంధ భక్తి జీవితంలో ఏ ఆశలు లేకుండా చేసే నియంత కాదు. అదేగాక, జీవితంలోని ఆశలు, ఆశయాలకు భక్తి ప్రధానమైనది. ప్రభునియందు భక్తిని కలిగియుండడం ద్వారానే క్రైస్తవుడు కొన్నిటిని ఎన్నుకుని, పనులు చేస్తూ అతడు చేస్తున్న దాన్ని ప్రేమిస్తుంటాడు. ఇటువంటి భక్తికి వాక్యంలో ఎన్నో ఉదాహరణలు ఇయ్యబడ్డాయి. తనకున్న కొద్ది మొత్తాన్ని దేవునికి ఇచ్చివేసిన బీద విధవరాలు దేవుని పట్ల ఎంత భక్తితోనుందో వివరిస్తుంది (మార్కు 12:42–44). తన తోటి సోదరులకు ఎంతో సహాయపడువానిగా ఎపఫ్రొదితు ఎంతో పేరు తెచ్చుకున్నాడు (ఫిలిప్పీయులకు 2:25–30). పాతనిబంధనలోనూ రాజైన దావీదు పట్ల ఎంతో భక్తిని చూపించిన గిత్తీయుడగు ఇత్తయి కథ కనబడుతుంది. “నేను చచ్చినను బ్రతికినను యెహోవా జీవముతోడు నా యేలినవాడవును రాజునగు నీ జీవముతోడు ఏ స్థలమందు నా ఏలినవాడవును రాజువునగు నీవుందువో ఆ స్థలమందే నీ దాసుడైన నేనుందును.” అని అతడన్నట్లు కనబడుతుంది (2 సమూయేలు 15:21). కాలేబు భక్తిని ఎవరు మర్చిపోగలరు? దేవుడు ఇతని భక్తిని మెచ్చుకుంటూ “నా సేవకుడైన కాలేబు” అని పిలిచాడు. ఎందుకు కాలేబు మిగతా వారికంటే భిన్నంగా ఉన్నాడు? దేవుడే చెప్తున్నాడు: “నా సేవకుడైన కాలేబు మంచిమనస్సు కలిగి పూర్ణమనస్సుతో నన్ను అనుసరించెను” (సంఖ్యాకాండము 14:24).

మీరిప్పుడు క్రైస్తవులైనందుకు దేవుని యెడల ఎంతో భక్తితో జీవిస్తున్నారు. ఇది పరిశుద్ధపరచబడిన జీవితం. మీరిది వరకు దేవుని ఆజ్ఞలకు లోబడక ముందు ఉన్న జీవన శైలి కంటే ఇది ఎంతో భిన్నమైనది. భక్తి గల జీవితం ఆత్మీయోన్నతిలో ఆశీర్వదింపబడుతుంది.

ఎఫెసీయులకు 5:1–7 క్రైస్తవ భక్తి గురించి వివరిస్తుంది. క్రీస్తు నందున్న వ్యక్తి యొక్క జీవన విధానం లోకంలోని జీవితం కంటే ఎలా భిన్నంగా ఉంటుందో పౌలు వివరిస్తున్నాడు (4:17–32). ఆ వివరణను ఇచ్చిన వెంటనే “కాబట్టి … ,” అని పౌలు వ్రాస్తున్నాడు. అంటే జీవన విధానంలోని మార్పు భక్తిలో మార్పు యొక్క ఫలితం అని అర్థం. క్రైస్తవుడు ఈ లోకానుసారంగా గాక, దేవుని విషయంలో సజీవుడై యున్నాడు (రోమీయులకు 6:11). క్రైస్తవుని భక్తి లోకం మీద కాకుండా దేవుని మీద ఎలా కేంద్రీకృతం అయ్యిందన్న విషయం కొరకు ఈ వాక్యభాగాన్ని జాగ్రత్తగా పరిశీలించండి. మీరు మీ జీవితంలో ఒకదానికి కట్టుబడియుండాలి. కొంతమంది రాజకీయ విషయాలకు, ఆర్థిక విషయాలకు, మానవ సంబంధాలకు కట్టుబడియుంటారు. క్రైస్తవునిగా మీరు దేవుని యెడల భక్తి కలిగియుండేందుకు కట్టుబడియుండాలి.

## ప్రేమించుటకు సమర్పించబడి యుండడం (5:1)

పౌలు “ప్రియులైన పిల్లలు” అని వ్రాస్తున్నాడు. అతడు సువార్తను విని దానికి లోబడి క్రీస్తు శరీరములో భాగమైన వారిని సూచిస్తున్నాడు (యోహాను 14:15). దేవుడు ఈ లోకమును ప్రేమించాడు కాబట్టి ఆయన పిల్లలు ఆయన్ను అలాగే ఒకరినొకరిని ప్రేమించాలి (1 యోహాను 4:19). తల్లిదండ్రుల ప్రేమ కంటే దేవుని ప్రేమ ఉన్నతమైనదని విశ్వాసి గ్రహిస్తాడు. దేవుడు తనను ఎంతగా ప్రేమిస్తున్నాడని ఒక వ్యక్తి గ్రహించినప్పుడు అతడు

తిరిగి సహజంగానే దేవున్ని ప్రేమిస్తాడు. ఈ ప్రేమ లోకంలో ఆదరణలేని వారికి భద్రతను, తృప్తిని ఇస్తుంది. దేవుడు మిమ్మల్ని ఎంతగా ప్రేమిస్తున్నాడో నీవు గ్రహించినందుకు మీరిప్పుడు దేవున్ని ప్రేమిస్తున్నారు (గలతీయులకు 2:20).

ప్రేమకు కట్టుబడియండడం ద్వారా క్రైస్తవుడు కొన్ని విధాలుగా ఎదుగుతాడని మన అధ్యయన వాక్య భాగం చెప్తుంది. క్రైస్తవులు దేవుని పోలియుండేందుకు ఆశ కలిగియుంటారు. ఇక్కడి "పోలియుండడం" అను పదం గ్రీకులో ప్రవర్థమానంగా ఎదగడం అన్న అర్థాన్నిస్తుంది. క్రైస్తవుడు *దేవుని "పోలియుండేందుకు" ప్రయత్నిస్తాడు.* అతడు దేవుని వలె ఉండేందుకు తనను తాను ఉత్సాహంగా అర్పించుకుంటాడు. ఇది ఒక్కసారే జరగదు కానీ నెమ్మదిగా జరుగుతుంది. నూతన క్రైస్తవునిగా మీరు ఈ పద్ధతిని ఇప్పుడే ఆరంభించారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, మీ లక్ష్యం గురించి మీరు శ్రద్ధ వహించాలి!

*క్రైస్తవులు దేవున్ని "అనుకరించువారు."* "అనుకరణ" అను పదం *mimetes*? అను గ్రీకు మూల పదం నుండి వచ్చింది. దీని నుండే "mimic" అను ఆంగ్లపదం వచ్చింది. దీనికి "ఒకరిని పోలి ప్రవర్తించడం" అని అర్థం. క్రైస్తవుడు దేవునిమాదిరిని ఆయన ఆజ్ఞలను అనుసరిస్తూ అనుకరించాలి. చిన్నపిల్లలు సహజంగా తమ తల్లిదండ్రులను అనుకరిస్తారు. ఒక పిల్లాడు అచ్చం వాళ్ళ నాన్నలానే ఉన్నాడని లేదా ఒక పిల్ల అచ్చం వాళ్ళ అమ్మలానే ఉందని చెప్పడం చూస్తాము. అదే విధంగా క్రైస్తవుడు పరలోకపు తండ్రిని అనుకరించువారై యుండాలి. ఆఖరకు మనమాయన సారూప్యాన్ని ధరించాలి. క్రైస్తవ్యపు నడకను ఇప్పుడే ఆరంభించినవారు దేవున్ని అనుకరించే వారుగా ఉండేందుకు ఉత్సాహపడాలి!

*క్రైస్తవులు "దేవుని ప్రియమైన పిల్లలు" గా చెప్పబడ్డారు.* పరలోక తండ్రిపట్ల కలిగియున్న భక్తి ఒక పిల్లాడు తన నాన్న పట్ల కలిగియున్న ఇష్టం వంటిది. ఆ పిల్లాడు "ఫలానా వారి కుమారుడు/కుమార్తె" అని గుర్తించబడడం వలన అతనికి ఎంతో గౌరవం. తన తండ్రి పట్ల ప్రేమ, ప్రత్యేక గర్వం లభిస్తుంది. తన తండ్రి తనను ఎంతో ప్రేమిస్తున్నాడని అతనికి తెలిసినప్పుడు ఆ గర్వం మరింత అధికమవుతుంది. నూతన విశ్వాసి పరలోక తండ్రితోనూ ఇదే సంబంధం కలిగియున్నారు. దేవుని ప్రియ పిల్లలుగా మీకెంత ఆధిక్యత ఉంది!

క్రైస్తవులు దేవుని యెడల భక్తిగా ఉండాలి. దేవుని ఆజ్ఞలకు నిర్బంధంగా లోబడడం ద్వారా ఈ భక్తి రాదు, నియత ఆత్మీయ క్రమశిక్షణ పాటించడం లేదా మీరు ఎన్నిసార్లు ప్రార్థించారో లెక్కించడం ద్వారా ఈ భక్తి నిలబడదు. మీరు ఒప్పుకున్న పాపాలను లెక్కించడం ద్వారా ఈ భక్తి పెరగదు. దేవుని మీద మీ దృష్టిని యుంచడం ద్వారా, అలాగే మనలను ప్రేమించి, తనను తాను అప్పగించికున్న కుమారుని ప్రేమ యందు దృష్టియుంచడం ద్వారా మన భక్తి నిలుస్తుంది.

### పరిచర్యకు సమర్పించుకొనియుండడం (5:2)

దేవుని యెడల మీకున్న ప్రేమ ఆయన్ను సేవించేలా చేస్తుంది (యోహాను 14:15). పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచాలని మీరనుకున్నారు కాబట్టి మీరు మంచి పనులు చేస్తున్నారు. దీని కొరకు మీరు "ప్రేమ యందు నడవాలి" మీ జీవితంలోని ప్రతీది దేవుని యెడల మీ ప్రేమను వ్యక్తపరుస్తుంది. పౌలు ఈ పరిచర్యను వివరించేందుకు క్రీస్తును ఉదాహరణగా తీసుకున్నాడు. క్రీస్తు మిమ్ములను ప్రేమించి తన్నుతాను అప్పగించుకున్న

విధముగా మీరు ప్రేమ యందు నడవాలి. ఇది క్రైస్తవులకు ప్రాథమికం. ఎవరో చేస్తున్నారనో లేదా మీరు చెయ్యట్లేదనో సేవకునిగా ఉండవద్దు. మీరు దేవుని ప్రేమిస్తున్నారు కాబట్టి, పరలోకపు తండ్రిని మీరు సంతోషెట్టాలని మీరు సత్ క్రియలు చేయండి.

దేవున్ని సేవించడంలో మీరు ఆనందిస్తారు! సేవించడంలో మీరు ఎంతో ఉత్సాహంగా ఉంటారు. అంతేగాక, మీరు క్రీస్తువలె సేవకునిగా ఎంతో తృప్తిని కలిగియుంటారు. మరల దేవునికి పరిశుద్ధ భక్తిని అర్పిస్తున్నారు. కాబట్టి ఈ ఆశీర్వాదాలు కలుగుతాయి.

5:2లో క్రీస్తు పరిచర్య యొక్క రెండు ప్రత్యేక లక్షణాలను పౌలు ఇస్తున్నాడు: *క్రీస్తు తనను తానే అర్పణముగా అర్పించుకున్నాడు.* "అర్పణ" అను పదం భక్తి యొక్క *వైఖరిని* తెలియజేస్తుంది పాతనిబంధనలో ఈ పదం దేవుని ఆరాధించుటకు సమీపించువారి వైఖరిని సూచించుటకు ఉయోగించబడినది. (చూడండి లేవీయకాండము 1:2.) ఆరాధికుడు దేవున్ని విధేయతతో సమీపించి దేవుని ఆజ్ఞలకు లోబడియుంటాడు. ఆ వైఖరి పూర్తి విధేయతను తెలియజేస్తుంది. దేవునికి తన ప్రేమ, కృతజ్ఞత, సమర్పణను తెలియజేసేందుకు అర్పణను అర్పిస్తాడు. ప్రతి అర్పణ దేవున్ని ఘనపరుస్తుంది. అలాగే క్రీస్తు *తనను తాను బలిగా అర్పించుకున్నాడు.* "బలి" అను పదం భక్తి యొక్క కార్యరూపమును తెలియజేస్తుంది. దేవుడు బలులకు నియమములను నియమించి వాటిని అనుసరించిన వారిని దీవించేవాడు. పౌలు దీనినే క్రీస్తు విషయంలోనూ వివరిస్తున్నాడు. క్రీస్తు "మిమ్ములను ప్రేమించాడు" కాబట్టి "తనను తాను" *అర్పించుకొన్నాడు.* క్రీస్తు చేసిన విధంగానే క్రైస్తవుడు చేయాలి. మరియు విధేయత ఆశీర్వాదాన్నిస్తుంది!

సత్‌క్రియలు చేయువాడు తనను తాను "బలిగా" అర్పించుకోవాలి. మీరు చేస్తున్న పరిచర్యను దేవుడు ఆశీర్వాద "అర్పణగా" చూస్తున్నాడు. క్రీస్తువలె మీరు ప్రేమకు కట్టుబడి యున్నారు కాబట్టి మీ అర్పణకు పరిమితుల్లేవు. క్రైస్తవుడు సంఘ కార్యక్రమాల్లో ఎందుకు నిమగ్నమైయుండాలి? ఎందుకంటే క్రీస్తువలె అతడు కూడ పరిచర్యకు సమర్పించుకొన్నాడు!

## గౌరవార్హతకు సమర్పింపబడియుండడం (5:3–7)

క్రైస్తవుల ప్రేమ మరియు పరిచర్య ఫలితంగా గౌరవప్రద క్రియలు జరుగుతాయి. నూతన విశ్వాసికి అన్ని విషయాలు నూతనమవుతాయి (చూడండి 2 కొరింథీయులకు 5:17). ఈ "నూతనత్వం" (రోమీయులకు 6:4) సంఘపు కార్యకలాపల్లో కనబడుతుంది. దేవుని కుటుంబ సభ్యునిగా, మీ పరలోక తండ్రి ఆశించిన విధంగా నీవు జీవిస్తావు. క్రైస్తవ్యపు జీవన విధానమును ఎన్నుకోవడం సుకరమైనది కాదు. అయితే, దేవున్ని అనుకరించు వానిగా మీ తండ్రి ఆశించిన ప్రకారం మీరు జీవించాలి. మంచి గౌరవంగా జీవించేందుకు 3నుండి 7 వచనాల్లో పౌలు కొన్ని విధానాలు ఇస్తున్నాడు.

*గౌరవం అనేది క్రియలలో కనబడుతుంది (3వ వచనం).* మీరు లోకాచారములనుండి వేరైయున్నారు (1 పేతురు 1:22). దేవుని పిల్లలుగా మీరు ఆ పనుల్లో పాలు పంచుకోకూడదు (2 పేతురు 3:14). కొన్ని పనులను క్రైస్తవులు చేయకూడదు కొన్ని లక్ష్యాలను క్రైస్తవులు కలిగియుండకూడదు (1 తిమోతి 5:22). క్రీస్తు రక్తం చేత కడుగబడిన వ్యక్తి పాపమునకు నడిపించు పనులును ఎన్నుకోకూడదు. క్రైస్తవులుగా మనమింకనూ అసంపూర్ణులమే. ఇంకనూ పాపం చేయుచున్నాము. అయితే పాపం గురించిన లోకాచారాలను అనుసరించుటలేదు.

మారుమనస్సు తరువాత ప్రవర్తన మారాలి అన్న విషయం ఇలా చెప్పబడింది. “వాటి పేరైనను ఎత్తకూడదు.” మరింత స్పష్టంగా ఆదిమ భాషలో చెప్పబడింది. “వాటి పేరైనా ఎత్తకూడదు.” అని చెప్పబడింది. మూల భాషలో యింకా నొక్కి చెప్పబడంది తత్ ఫలితంగా, బైబిలు యిలా ఆజ్ఞాపిస్తుంది, “ఒక్కసారి కూడ ప్రస్తావించనియ్యకు.” కొన్ని ప్రదేశాలు క్రైస్తవులు వెళ్ళేందుకు సరైనవి కావు. అటువంటి ప్రదేశాలకు వెళ్ళడాన్ని కూడా ఉచ్చరించకూడదు (చూడండి రోమీయులకు 6:21). ఎందుకు ఇక్కడ ఇంత స్పష్టంగా చెప్పబడింది? ఎందుకంటే, కొన్ని ప్రదేశాలు “పరిశుద్ధులకు తగని” ప్రవర్తనను పురికొల్పుతాయి.

*గౌరవాన్ని వైఖరి ఏలుతుంది* (4వ వచనం). వైఖరి యొక్క ఫలితమే క్రియలు. క్రైస్తవ వైఖరి పరిశుద్ధతను చూపించేందుకే! ఒకని మాటలు అతని హృదయాన్ని తెలియజేస్తాయని ప్రభువు చెప్పారు (మత్తయి 12:34-37). ఈ సత్యాన్ని పౌలు ఎఫెసీయులకు గుర్తు చేస్తున్నాడు. క్రీస్తు ప్రతినిధి తన మాటలను జాగ్రత్తగా కాచుకోవాలి. అది అసభ్యంగా (చెడ్డమాటలు)ను, లేదా పిచ్చి మాటలు (వినువారికి ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో యోచించకుండా చెప్పే అర్థరహిత మాటలు) పలుక కూడదు. క్రైస్తవుని మాట తన చుట్టూనున్న వారి మాటకంటే భిన్నంగా ఉండాలి. అది “కృతజ్ఞతావచనం” మరియు పరిశుద్ధంగా ఉండాలి. నూతన విశ్వాసి తన నోరును అదుపులో ఉంచుకోవాలి. ఇది కష్టమైనదే కానీ అసాధ్యం కాదు.

గౌరవనీయత *తప్పని సరిగా* ఆశీర్వాదాన్నిస్తుంది (5వ వచనం). క్రైస్తవుడు గౌరవంగా జీవించాలి. ఎందుకంటే, అలా జీవించే వారికి దేవుడు ఎన్నో ధన్యతలను ఇస్తాడు. పశ్చాత్తాపపడేందుకు, తమ విధానాన్ని మార్చుకునేందుకు సమ్మతించని వారు శిక్షావిధికి లోనుకానున్నట్లు ఆలస్యంగా గుర్తిస్తారు. ఒకవ్యక్తి దేవుని కుమారుడై, పాపాన్ని విడిచిపెడితేనే, అతడు క్రీస్తురాజ్యంను స్వతంత్రించకోలేడు. క్రీస్తులోకి మారిన వ్యక్తిగా ఈ వచనం ఎంతో ప్రోత్సాహాన్నిస్తుంది. దేవునికి విధేయులయ్యేందుకు మీరు ప్రయత్నిస్తున్నారు. మీరు దేవుని పోలియుండే పనిలోనున్నారు. నీవు పాపం చేసినప్పుడు దేవుని కృపా క్షమాపణ ఉంది, మరియు పరలోక స్వాస్థ్యపు వాగ్దానం ఉంది. (హెబ్రీయులకు 6:18, 19).

గౌరవనీయత అనేది సంబంధముల ద్వారా ప్రోత్సాహించబడుతుంది (6, 7 వచనాలు). ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, అతడు గౌరవం ఉన్న వారితోనే స్నేహం కలిగియుండాలి. నీవు క్రైస్తవుడైనప్పుడు ఇది వరకు ఆనందంగానున్న పాత క్రియలనుండి విముఖుడవై యుండాలి. నీవు విడిచిపెట్టిన వాటిని మరలా కొనసాగించేందుకు సాతాను నిన్ను శోధిస్తాడు. అలా లోకానికి తిరిగి తీసుకెళ్ళేందుకు మరులు గొల్పేందుకు సాతానుడు ఎంచుకున్న అస్త్రం నీ పాత స్నేహాలు (చూడండి 1 కొరింథీయులకు 15:33). నీ పాత స్నేహం ఏదైనా దేవునితో నీ సంబంధాన్ని ఆటంకపరుస్తుంది, దాన్ని వెంటనే విడిచిపెట్టు (చూడండి మత్తయి 10:34-39). దేవున్ని వ్యతిరేకించు వారితో స్నేహం చేయకుండా నీవు క్రీస్తులో ఎంతో భక్తి కలిగియుండాలి (2 కొరింథీయులకు 6:17, 18; 1 యోహాను 2:15-17).

### ముగింపు విషయాలు

క్రైస్తవులు తన జీవితంలోని ప్రతి విషయంలోనూ దేవునికి సమర్పించబడియుండాలి. అటువంటి భక్తి అతడు దేవుని మహాగొప్ప ప్రేమను అర్థం చేసుకున్నప్పుడు ప్రారంభమవుతుంది. తరువాత అతడు తన్నుతాను దేవునికి సజీవ యాగముగా అర్పించుకున్నప్పుడు అది

చూపించబడుతుంది (రోమీయులకు 12:1, 2). దేవునికి భక్తి కలిగియుండడం ద్వారా క్రైస్తవుడు గౌరవంతో జీవించి, మాట్లాడి, తన స్నేహితులను ఎంచుకోగలడు.

దేవునికి సమర్పింపబడియుండడం అనేది కష్టతరమైనది. ఎందుకంటే, దేవునికి భక్తులై యుండడంలో నిర్ణయాలు తీసుకోవడం, సత్క్రియలు చేయడం, అటువంటి రాజీనే రాజైన అమజ్యా ఉదాహరించాడు. "ఇతడు తన పితరుడైన దావీదు చేసినట్టు చేయకపోయినను యెహోవా దృష్టికి నీతి గలవాడాయెను" అని వాక్యం చెప్తుంది (2 రాజులు 14:3). తన భక్తి విషయంలో రాజీ పడడంతో ఇతడు విపత్తును ఎదుర్కొని దేవునికి ఘనత లేకుండా చేశాడు (2 రాజులు 14:12-14). దేవునిని సంతోష పెట్టుటకు మీ భక్తి ఎఫెసీయులకు 5:1-7లో ఉండునట్లు జాగ్రత్తపడండి.

---

సూచన

[1]Charles R. Swindoll, *The Tale of the Tardy Oxcart and 1,501 Other Stories* (Nashville: Word Publishing, 1998), 96.